ప్రజాశక్తి
శుక్రవారం 9, జూన్ 2023
5
అనంతపురం

పిల్లల్లో సృజనాత్మకత పెంపుదల

అనంతపురం కలెక్టరేట్ : పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకే వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ జె.మహేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా డిజిటల్ లైబ్రరీని సందర్శించి అక్కడ ఉన్న పాఠకులను గ్రంథాలయం లో ఏవైనా ఇబ్బందులు వున్నాయా అంటూ అని అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అన్ని త్వరలో అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బ రత్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ కే.శివశంకర్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రామాంజనమ్మ, సిబ్బంది ఇంతియాజ్ అహమ్మద్, కావేరి, శంకర్, బాషా, హేమమాలిని, నాగమణి, మల్లి, బాలచంద్ర, ఉజ్జనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - అనంతపురం

మూడవ ఆప్షన్ కింద చేపట్టిన జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ గౌతమి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మూడవ ఆప్షన్ కింద చేపట్టిన గృహ నిర్మాణాలపై కాంట్రాక్టర్లు, అధికారులతో కలెక్టర్ ఎం. గౌతమి సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీలను ఎక్కువ మందిని ఏర్పాటు చేసుకుని గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై రెండవ వారానికి కల్లా వీలైనన్ని ఎక్కువ గృహాలు పూర్తి చేసి అప్పగించాలన్నారు. ఏదైనా మెటీరియల్స్ సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తారన్నారు. బిల్లుల చెల్లింపు కూడా సకాలంలో జరుగుతోందని చెప్పారు. గృహ నిర్మాణాలపై ప్రతిరోజు పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, చిత్తూరు ఆర్డీవో, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

టిబి డ్యాం

టిబి డ్యామ్ నీటి కేటాయింపులు

హెచ్ఎల్‌సికి 26.828 టిఎంసిలు

మొదటి సమీక్ష పూర్తి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుంగభద్ర డ్యామ్ (టిబి డ్యామ్) కిందనున్న ప్రధాన కాలువలకు నీటి కేటాయింపులు జరిగాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం మొదటి సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఆన్‌లైన్‌లో జరిగిన ఈ సమీక్షలో అటు కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి ఇంజనీర్లు పాల్గొన్నారు. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి అటు కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు 2023-24 సంవత్సరంలో నీట కేటాయింపులపై మూడు ప్రాంతాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇప్పుడున్న అంచనాల ప్రకారం ఈ ఏడాది 175 టిఎంసిల నీరు అందుబాటులో ఉండే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రకారం తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కింద అనంతపురం జిల్లాకు చెందిన హెచ్ఎల్‌సికి దామాషా పద్ధతి ప్రకారం కర్నాటక రాష్ట్రానికి 114.732 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌కు 54.895 టిఎంసిలు, తెలంగాణాకు 5.374 టిఎంసిలు కేటాయించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నీటిలో చూసినప్పుడు హెచ్ఎల్‌సికి 26.828 టిఎంసిలు, ఎల్ఎల్‌సికి 19.811 టిఎంసిలు కేటాయించారు. ఇది ప్రాథమిక కేటాయింపులు. నీటి లభ్యతను బట్టి మరోమారు పున:సమీక్ష జరుపనున్నట్టు ఎస్ఇ రాజశేఖర్ తెలిపారు.

గతేడాది 32.821 టిఎంసిలు

2022-23 సంవత్సరంలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 32.821 టిఎంసిల నీరు జిల్లాకు వచ్చింది. గతేడాది మంచి వర్షాలు పడటంతో నీరు పుష్కలంగా లభించింది. జిల్లాకు సాధారణంగా 28.821 టిఎంసిలు కేటాయించగా నాలుగు టిఎంసిలు వచ్చాయి. మొత్తంగా 32.821 టిఎంసిలు వచ్చాయి.

కాలుముఖ మరమ్మతులకు నోచుకునేనా ?

నీరు పుష్కలంగా ఉంటున్నా ప్రవహించే కాలువల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. దీంతో నీటిని పూర్తి స్థాయి సామర్థ్యంతో నీటిని తీసుకొలేని పరిస్థితి ఉంది. ఆధునీకరణ కాకున్నా మరమ్మత్తులకైనా నిధులివ్వాలని అధికారులు కోరుతున్నారు. ఈ నిధులు నీటి విడుదల్లోపు మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది.

మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

రాయదుర్గం మండల ఉపాధ్యక్షుని ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. ఎన్నికల అధికారి రవిశంకర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మండల ఉపాధ్యక్షుని ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే మధ్యాహ్నం 12:30 దాకా వేచి చూసినప్పటికీ సభ్యులు ఎవరూ రాకపోవడంతో శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడు, కెంచానపల్లి ఎంపిటిసి కావలి సత్యనారాయణ గతేడాది నవంబర్ 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఉపాధ్యక్షుని పదవికి నలుగురు సభ్యులు పోటీ పడుతున్నారుర. ఈనేపథ్యంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపిపి విద్యావతి సోదరుడు బోర్వెల్ నాగిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో సభ్యులు ఏకాభిప్రాయానికి రానట్టు తెలుస్తోంది. దీంతోనే సభ్యులు ఎవరూ రాన్నుట్టు తెలుస్తోంది.

రూ.1.70 కోట్లతో పైప్‌లైన్ లీకేజీ పనులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

రూ.1.70 కోట్లతో నగరంలో తాగునీటి ట్యాంకులకు నీటి సరఫరా అయ్యే పైప్‌లైన్ల లీకేజీ పనులు చేసి శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలో పాత మైల్డ్ స్టీల్ (ఎమ్ఎస్) పైప్‌లైన్ స్థానంలో కొత్తగా డిఐ పైపులను మార్చుతున్న పనులను మేయర్ మహమ్మద్ వసీం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో తాగునీరు అందించే ట్యాంకులు వద్ద తరచూ లీకేజీలు అవుతుండడంతో నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉండేదన్నారు. సమస్య శాశ్వత పరిష్కారం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.70 కోట్లు వెచ్చించి ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీటి సరఫరా అయ్యే పైప్‌లైన్లను మారుస్తున్నట్లు తెలిపారు. అలాగే నగరంలోని జార్జ్‌పేట, రామ్‌నగర్ ట్యాంకు, ఆదర్శనగర్ ట్యాంకు, ఐటిఐ ట్యాంకు, ఎంజి కాలనీ ట్యాంక్, రెండో రోడ్డు ట్యాంకు, లక్ష్మీనగర్ ట్యాంకు, అరవింద్ నగర్ ట్యాంకు, విద్యుత్‌నగర్ ట్యాంకుల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న పైపులైను దాదాపు 30 నుంచి 40ఏళ్ల పాటు ఏ విధమైన లీకేజీలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి, సంపంగి రామాంజనేయులు, ఎస్ఇ సతీష్, డిఇ నరసింహులు, ఎఇ సాయినాథ్ బాబు, వైసీపీ నాయకులు ఖాజా, రియాజ్, కాకర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

కంపు కొడుతున్న 'పురం'

గల్లీ నుంచి ఢిల్లీ వరకు నాయకులు, అధికారులు ప్రతి ఒక్కరు ప్రతి నిత్యం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ హిందూపురం అంటుంటారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి వారి మాటలకు విరుద్ధంగా ఉంది. హిందూపురం పట్టణంలోని పురపాలక సంఘం ఆధీనంలో ఉన్న ప్రవేటు బస్టాండ్ ప్రాంతం కంపుకొడుతోంది. పురపాలక సంఘం తరపున మరుగుదొడ్ల నిర్మాణం చేయక పోవడంతో ప్రయాణికులు అక్కడ ఖాళీ స్థలంలోనే మూత్ర విసర్జన చేస్తున్నారు. ఆ ప్రాంతంలో సంచరించే ప్రతి ఒక్కరు కంపును భరించలేక ముక్కు మూసుకుని పాలకులను, మున్సిపల్ అధికారులను తిట్టుకుంటూ అక్కడి నుంచి వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది.

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్నో సంవత్సరాలుగా హిందూపురం పురపాలక సంఘం ఆధీనంలో ప్రవేటు బస్టాండ్ ఉంది. ఈ బస్టాండ్ నుంచి వేలాది మంది రాక పోకలు చేస్తున్నారు. పాలకులు ఈ బస్టాండ్‌కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడంతో పాటు అక్కడ ఆయన విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. అధికార పార్టీ వేడుకలతో పాటు ప్రతి సంవత్సరం రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతి ఇతర కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తారు. అయితేకనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలయ్యారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్వహణ కోసం ఓ గుత్తేదారుడికి స్థలాన్ని కేటాయించారు. ఆసమయంలో ఆవ్యక్తి స్వయంగా మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవడంతో నిర్వహణ బాధ్యతను అతనికి అప్పగించారు. అయితే అక్కడ ఉన్న కూరగాయ మార్కెట్ శిథిలావస్థకు చేరుకోవటంతో మార్కెట్‌ను కూల్చారు. మార్కెట్ పక్కన ఉన్నా మరుగుదొడ్లను సైతం కూడా కూల్చి మరో స్థలం కేటాయిస్తామని గుత్తేదారులకు చెప్పి నష్ట పరిహారంగా విధించిన గడువును పెంచుతామని ఆసందర్భంగా హామీ ఇచ్చారు. ఆ సమయంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉన్న శిథిలావస్థకు చేరిన మరో మరుగుదొడ్ల భవనాన్ని వారికి కేటాయించారు. అయితే దానిని సైతం ఇటీవల పురపాలక సంఘం వారు కూల్చివేశారు. ఆమయంలో సైతం ఇంక గడువు ఉందని, ఇదే ప్రాంతంలోనే మరో స్థలాన్ని కేటాయిస్తామని ఆ గుత్తేదారుడుకి భరోసా ఇవ్వడంతో పాటు నిర్మాణం చేసుకోవడానికి అధికారులు స్థలాన్ని కేటాయించారు. అయితే ఆ గుత్తేదారుడు ఇంత వరకు కేటాయించిన స్థలంలో మరుగుదొడ్ల కోసం భవన నిర్మాణం చేపట్టలేదు. దీనికి ప్రధాన కారణం ఆ ప్రాంత కౌన్సిలర్ అడ్డుకొన్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అయితే గుత్తేదారుడు కోర్టును ఆశ్రయించగా కోర్టు గుత్తేదారుడుకి స్థలాన్ని చూపించి, నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని సూచించినప్పటికి మున్సిపల్ అధికారులు కోర్టు సూచనలను సైతం పక్కన పెట్టి పాలకులే తమకు ప్రభువులు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇంత వరకు గుత్తేదారుడికి స్థలాన్ని చూపించలేదు. ఈ విషయంపై పలు మార్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో చర్చలు జరిపారు. నిర్మాణానికి అడ్డుపడుతున్న కౌన్సిలర్ భర్త, ఆ గుత్తేదారుడితో జరిపిన చర్చలు ఫలించలేదు. దీంతో ఆ గుత్తేదారుడు మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. దీంతో ఖాళీ స్థలంలో మూత్ర విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది.

బస్టాండ్ ఆవరణంలో పేరుకుపోయిన చెత్త

సమస్యను పరిష్కరిస్తాం

ఈ విషయాలు గతంలో ఉన్నా కమిషనర్‌కు పూర్తిగా తెలుసు. తాను బాధ్యతలు స్వీకరించనప్పటి నుంచి ఈ విషయాలు నా దృష్టికి రాలేదు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో చర్చించి, ప్రజా అవసరాల నిమిత్తం బస్టాండ్ ఆవరణంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

ప్రమోద్ కుమార్,
మున్సిపల్ కమిషనర్

ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలి

నష్టపోయిన అరటి తోటలను పరిశీలించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో వర్షాలకు అరటి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండలంలోని అరకటివేముల గ్రామంలో రైతు మురళీమోహన్‌నాయుడుకు చెందిన అరటి తోటను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి.టి.రామాంజినేయులు, సహాయ కార్యదర్శి ఎస్.సూరి, సిపిఎం మండల నాయకుడు జి.వెంకటచౌదరి మాట్లాడుతూ ఇటివల కాలంలో కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇవ్వడం సంతోషకరమన్నారు. అయితే ఎకరాకు దాదాపు రూ.లక్ష ఖర్చు అవుతుంటే ప్రభుత్వం కేవలం రూ.10వేలు మాత్రమే ఇవ్వడం బాధాకరమన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో అధికారులు పంట నష్టానికి అంచనా సరిగా వేయడం లేదన్నారు. పంట నష్టం పరిహారంలో అసలైన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈశ్వరయ్య, నాగప్పనాయుడు, చెన్నప్ప, నాగమునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న అరటితోటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

అదనపు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు నుంచి ఉరవకొండ పట్టణానికి అదనపు తాగునీటి పైపులైను కోసం అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డిని గురువారం విజయవాడలో కార్యాలయంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి భేటీ అయ్యి చర్చించారు. ఈ భేటీలో జిల్లాలోని జేసీ నాగిరెడ్డి తాగునీటి పథకం కింద మంజూరైన సిమెంట్ పైపులు దాదాపు 12 కిలోమీటర్ల మేర రోడ్డుకు పక్కన పడి ఉన్నాయన్నారు. ఆ పైపులను వినియోగించుకుంటే నింబగల్లు నుంచి ఉరవకొండకు అదనపు తాగునీటి పైపులైను కోసం ఏడు కిలోమీటర్ల మేర నిరంతరాయంగా తాగునీటి సరఫరా చేయవచ్చని సూచించారు. అంతేకాకుండా మిగిలిన పైపులను కూడా వై.టీ.చెరువు, ఇతర 17 గ్రామాలకు ఐదు కిలోమీటర్ల మేర వినియోగించి తాగునీటి సరఫరా చేయవచ్చని గతేడాది అనంతపురం ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కావున ఇప్పటికైనా స్పందించి జిల్లాలోని గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లోని తాగునీటి సమస్యను పరిష్కరించచాలనికోరారు.

జెజెఎం నిధులు మంజూరు చేయండి..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెజెఎం (జలజీవన్ మిషన్) పథకానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధుల లేమితో ఇంటింటికీ తాగునీరు అందించే కార్యక్రమం నత్తనడకన నడుస్తోందన్నారు. అంతేగాకుండా గ్రామాల్లో గుత్తేదారులు ఇష్టానుసారంగా రహదారులకు ఇరువైపులా గుంతలు తీసి పెట్టారన్నారు. కొన్నిచోట్ల పైపులు వేసి వదిలేశారన్నారు. తద్వారా గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమస్య పరిష్కరించాలని అడిగితే నిధులు మంజూరు కాలేదని సమాధానమిస్తున్నారన్నారు. కాబట్టి వెంటనే నిధులను మంజూరు చేసి సంబంధిత పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ కృష్ణారెడ్డి ఆయా ప్రాజెక్టులను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఒపిఎస్ అమలుకై ఉద్యమిస్తాం

ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన విధానం అమలు చేసేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు అన్నారు. గురువారం ఉపాధ్యాయ భవన్‌లో ఏపిటిఎఫ్ జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసింహులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిపిఎస్ అనే అసంబద్ధ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేయడం సరికాదన్నారు. ఈ జిపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. సిపిఎస్ రద్దు ఓ పిఎస్ అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కలిసి వచ్చే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కలసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, మాట్లాడుతూ పెండింగ్ డిఏలు, పిఆర్‌సి బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సెలర్ సర్దార్ వలి, నాయకులు వన్నప్ప, రమణ, సతీష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు

ముగిసిన మినీ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఆర్డీటీ క్రీడామైదానంలో ఈనెల 6 నుండి 8వ తేదీ వరకూ జరిగిన పోనీ మినీ సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్టుబాల్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా గురువారం హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోటీల్లో ఏపీ అండర్-11 బాలురు, అండర్-13 బాలికలు, అండర్-13 బాలుర జట్లు విజయకేతనం ఎగురవేశాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అండర్-11, అండర్-13 దశ నుండి క్రీడాకారులుగా ఆడటం ప్రారంభించిన ఈ చిన్నారులు రేపు అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎపి నుంచి దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి టోర్నమెంట్లు జరగడానికి ఆర్డిటి చేస్తున్న సహాయ సహకారాలు ఎనలేనివన్నారు. సాఫ్ట్బాల్ కోసమే అంకితమై పని చేస్తున్న వెంకటేసులు ను ప్రత్యేకంగా అభినందించారు. వెంకటేసులు మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో 12 రాష్ట్రాల బాల, బాలికల జట్లకు సంబంధించి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేతలైన జట్లకు బహుమతులు చేశారు. అండర్-11 బాలురు ఏపీ మొదటి స్థానం, తెలంగాణ ద్వితీయ స్థానం మధ్యప్రదేశ్ తృతీయ స్థానంలో నిలిచాయి. అండర్ 11 గర్ల్స్ లో మధ్యప్రదేశ్ ప్రథమ స్థానం, ఏపీ ద్వితీయ స్థానం, తెలంగాణ తతీయ స్థానం సాధించాయి. అండర్ 13 బాలుర పోటీల్లో ఏపీ మొదటి స్థానం, మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానం, తెలంగాణ తృతీయ స్థానం సాధించాయి. అండర్ 13 గర్ల్స్ పోటీల్లో ఏపీ ప్రథమ స్థానం, మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానం, తెలంగాణ తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాఫ్టుబాల్ ఇండియా సీఈఓ ప్రవీణ్ అనౌకర్, ఏపీ సీఈఓ సి.వెంకటేశులు, ట్రెజరర్ శ్రీకాంత్ తౌరాట్, రాష్ట్ర కార్యదర్శి సి.నాగేంద్ర, తెలంగాణ సెక్రటరీ శోభన్, టోర్నమెంట్ టెక్నికల్ కమిటీ ప్రెసిడెంట్ దేశ్ పాండే, పీడీలు ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, కేశవమూర్తి, చంద్ర, లతాదేవి, రమేష్, కోచ్‌లు లక్ష్మి, సింహాద్రి, వరుణ్, మహేష్, జగదీష్, శివాజీ నాయక్, బద్రి, అశోక్, తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

నేడు టిడిపి అర్బన్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

అనంతపురం కలెక్టరేట్ : టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం విస్తతస్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అర్బన్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు.

గుడిసెలు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలి

గుంతకల్లు : పామిడిలోని కొండాపురం వెళ్లే దారిలో సర్వే నంబర్.1లో గుట్ట పోరంబోకు భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించడం అన్యాయమని, వారికి న్యాయం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఎఐకెఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆర్‌డిఒ రవీంద్రను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి చిన్న, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ పేదల సంఘం కార్యదర్శి వీరనారప్ప , పామిడి పట్టణ కమిటీ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

'మిషన్ రాయలసీమ'తో గ్రామాల అభివృద్ధి

యాడికి : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన 'మిషన్ రాయల సీమ'తో రాయలసీమలోని గ్రామాలు పూర్తిగా అభివృద్ధి చెందుతాయని టిడిపి మండల అధ్యక్షుడు గొర్తి రుద్రమనాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురాన్ని ఆటోమొబైల్ హబ్‌గా, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా, కర్నూలును వ్యవసాయ పరికరాల తయారీ హబ్‌గా, ఇండస్ట్రియల్ కారిడార్ కేంద్ర బిందువుగా, కడపను క్రీడల హబ్‌గా తయారు చేయటమే మిషన్ రాయలసీమ కార్యక్రమ ఉద్దేశమన్నారు. రాయలసీమలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలిచిన వైసిపి నాలుగేళ్లలో చేసింది శూమన్యమన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వస్తే మిషన్ రాయలసీమ కార్యక్రమాన్ని అమలు చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశానికి 11న పరీక్ష

గుత్తి : ఏపీ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఈనెల 11వ తేదీన అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.ఉషా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామన్నారు.

In the Court of the IVth Addl. District Judge: Ananthapuramu
O.S.No.37/2022
Between:
K.P.Hanumantha Reddy ...Plaintiff
And
K.Deepa Lakshmi and others ...Defendants
NOTICE TO DEFENDANT No.5
D5: K.Kavitha W/o Sri Kumar Reddy, R/at D.No.6-16, Postal Quarters, near HLC Colony, Anatapuramu City.
పై నెంబరు కేసులో 5వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 15-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
S.K. Narendra Reddy
Advocate
Anantapuramu, Cell: 9059502469.

In the Court of the IIIrd Addl. Junior Civil Judge (Excise Court) : Ananthapuramu
O.S.No.836/2018
Between:
Y.Govindarajulu and another ...Plaintiffs
and
P.Venkataramana and another ...Defendants
NOTICE TO DEFENDANT NO.1 AND 2
D1: P.Venkataramana S/o Late Pullanna, Resident of Katiganikalava Village, S.V. Pramu Post, Repthadu Mandal, Anantapur Dist.
D2: Madamanchi Ganga Naidu S/o Pullaiah, Business, R/at D.No.6-3-18, Ram Nagar, Anantapur.
పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తము 22-06-2023వ తేదిన ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఆలూరు రాఘవేంద్ర, అడ్వకేట్
అనంతపురం, సెల్: 9440181500.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.430/2022 in A.A.No.466/2019
Between:
M/s. Shriram Transport Finance Company Limited, Anantapuramu, Rep.by its Authorised Signatory and General Power of Attorney Holder Mr.Kalyan Chakravarthi. ...Decree Holder
And
Ghousia S. and another ...Judgement Debtors
NOTICE TO J.Dr.No.2
J.Dr No.2: Mohan Reddy.N S/o Neeruganti Mohan Reddy, R/at D.No.1/380, Peddapally Road, Near Z.P.H. School, Nambulapolakunta Road, Sri Satya Sai District.
పై నెంబరు కేసులో జె.డిఆర్.2 అయిన మీ హాజరు నిమిత్తం 15-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
K.Chandrasekhar Rao
Advocate & Notary
Anantapuramu, Cell: 9848504780.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.936/2022 in A.A.No.71/2022
Between:
M/s. Muthoot Money Ltd Known as Muthoot Money (P) Ltd, Rep.by its Authorised Signatory and General Power of Attorney Holder Mr.Sateesh Gowd. D. ...Decree Holder
And
Dande Raju and another ...Judgement Debtors
NOTICE TO J.Dr.No.1
J.Dr No.1: Dande Raju Residing at D.No.5-611, Sanjay Nagar, Dharmavaram, Sri Sathya Sai Dist.
పై నెంబరు కేసులో జె.డిఆర్.1 అయిన మీ హాజరు నిమిత్తం 13-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
K.Chandrasekhar Rao
Advocate & Notary
Anantapuramu, Cell: 9848504780.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.935/2022 in A.A.No.85/2022
Between:
M/s. Muthoot Money Ltd Known as Muthoot Money (P) Ltd, Rep.by its Authorised Signatory and General Power of Attorney Holder Mr.Sateesh Gowd. D. ...Decree Holder
And
Vadde Sivaiah and another ...Judgement Debtors
NOTICE TO J.Dr.No.1
J.Dr No.1: Vadde Sivaiah Residing at D.No.1-192, Gondireddypalli Village, Rapthadau Mandal, Anantapur Dist.
పై నెంబరు కేసులో జె.డిఆర్.1 అయిన మీ హాజరు నిమిత్తం 13-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
K.Chandrasekhar Rao
Advocate & Notary
Anantapuramu, Cell: 9848504780.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.938/2022 in A.A.No.07/2021
Between:
M/s. Muthoot Money Ltd Known as Muthoot Money (P) Ltd, Rep.by its Authorised Signatory and General Power of Attorney Holder Mr.Sateesh Gowd. D. ...Decree Holder
And
Durga Devi and another ...Judgement Debtors
NOTICE TO J.Dr.No.2
J.Dr No.2: M.Muthyalappa S/o M.Lakshmanna, R/at D.No.10-58, Kalyanadurgam Road, Opp: Peddamma Temple, Anatapuramu.
పై నెంబరు కేసులో జె.డిఆర్.2 అయిన మీ హాజరు నిమిత్తం 13-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
K.Chandrasekhar Rao
Advocate & Notary
Anantapuramu, Cell: 9848504780.

నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు షోరూంను ప్రారంభిస్తున్న శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నగరంలోని న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ షాప్ నంబర్ 55లో నూతనంగా ఏర్పాటు చేసిన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు షోరూమ్‌ను ఎపి శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎంతగానో ఆదరించే చేప పులుసు పరిచయం చేయటం సంతోషకరంగా ఉందని నిర్వాహకులు నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వ్యవస్థాపకులు జబర్దస్త్ ఫేమ్ కిరాక్ ఆర్‌పి, అనంతపురం ఫ్రాంచైజీదారులు అమర్నాథ్‌రెడ్డిని అభినందించారు. ఆర్‌పి, అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ అనంత ప్రజలకు అదిరిపోయే చేపల పులుసు అందించేందుకు తాము ముందుకొచ్చినట్లు తెలిపారు. రవ్వ చేపలు, సన్న చేపలు, కొరమీను, చేప తలకాయ పులుసు, పప్పుచారు, ఉప్పు చేప వంటి వంటకాలతోపాటు ప్రత్యేకంగా కిలో మాంసం కలిగిన చేపల పులుసును కుండలో అందిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటుగా రాగి సంగటి, వైట్‌రైస్, కొర్రల రైస్, బ్రాండ్ రైస్ వంటకాలను అందిస్తున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో రుద్రంపేటలో మరో బ్రాంచ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్, వైసీపీ నాయకులు భూమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Ist Addl. Junior Civil Judge: Ananthapuramu
I.A.No.26/22 in O.S.No.122/2022
Between:
Posa Lakshimi Narayana ...Petitioner/Plaintiff
And
Yerrabolu Savithramma and another. ...Respondents/ Defendants
NOTICE TO RESPONDANT No.2
R2: Yerrabolu Naga Vamsi Kiran Reddy S/o Late Y.Sreenivasulu Reddy, R/of D.No.8-3-225/A/37, Jai Bhavani Nagar, Yusufguda, Hyderabad, Teleanga State.
పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 14-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
D.Shyam Sunder, R.Narayana Reddy
Advocates
Anantapuramu.

In the Court of the Prl. District Judge: Ananthapuramu
G.W.O.P.No.37/2023
(In the matter of permission to Appoint the Petitioner as the Guardian to the Property of MinorShaik Nayaz)
Between:
Shaik Imran S/o Late S.Basha, Employee, R/at D.No.23-247, Dharmavaram, Sri Satya Sai District. ...Petitioner
And
NIL ...Respondents
ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబర్ కేసులో మైనర్ అయిన షేక్ నయాజ్ ఆస్తికి గార్డియన్‌గా షేక్ ఇమ్రాన్‌ను నియమించమని పై కోర్టులో అర్జీదారుడు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 20-06-2023వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు అర్జీదారుని పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.
షెడ్యూలు:
1/2 Share in the Death Benifits of S.Basha who is the father of the minor Shaik Nayaz the details are mentioned below i.e. Death benefits of S.Basha.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
R.Ram Kumar, K.V. Ramana Reddy, K.Nagaraju, Advocates
Anantapuramu.

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No.8/2022
Between:
CHAVVA LAKSHMI NARAYANA REDDY ...PLAINTIFF
AND
1)YEDDULA SWAMY BHUPAL REDDY, POWER OF ATTORNEY HOLDER REPRESENTING THE PRINCIPALS CHIMBILI VENKATAMMA AND CHIMBILI BABUJI NAIDU.
2.KUCHI SHIVAMMA @ SHIVA KUMARI ...DEFENDANTS
To,
1) Yeddula Swamy Bhupal Reddy S/o Ram Bhupal Reddy, real estate business, aged about 50 years, Power of attomey holder representing the principals Chimbilli Venkatamma and Chimbilli Babuji Naidu who are residents of Akkanapalli Village, Yeddula Swamy residing at D.No.15/582, Srinivasapuram, Tadipatri town, Ananthapur district.
ఒకటవ ప్రతివాదికి నోటీసు
పై కేసులో వాదులుగా ఉంటూ తమ హక్కు నిర్ధారణ కై మీ పైన పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. కోర్టువారు సదరు దావా ను మీ హాజరు కొరకు 19-06-2023కి వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు పై కేసులో మీకు ఏదైన అభ్యంతరము ఉన్న యెడల మీరు పై కోర్టులో పై తేదిన ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ ఉదయం 10.30 గం॥లకు హాజరై అభ్యంతరములు తెలుపుకోవచ్చును. లేనియెడల విషయమును కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వి.మునెయ్య, బి.ఏ., బి.ఎల్.
వాదివరం వకీలు, తాడిపత్రి.

GOOTY MUNICIPALITY
ANANTAPURAMU DISTRICT
Dated:08-06-2023
e-Procurement Tender Notice
Tenders are invited from Registered Contractors for taking up certain works under General Funds & SWM Funds through e-procurement by the under signed.
General Fund & GGMP (Short Tender) (7 Days) 1st, 2nd & 3rd Call
- Total No. of Works : 05 Nos
- Sector : Water Supply and others
- Bids Downloading Starting Date : 09-06-2023 from 04.00 PM
- Last Date & Time for receipt of Bids : 17-06-2023 at 04.00 PM
- Price Bid Opening Date & Time : 17-06-2023 at 04.30 PM

General Fund
- Total No. of Works : 03 Nos
- Sector : Electrical, Culvrts, Roads, Others
- Bids Downloading Starting Date : 09-06-2023 from 04.00 PM
- Last Date & Time for receipt of Bids : 26-06-2023 at 04.00 PM
- Price Bid Opening Date & Time : 26-06-2023 at 04.30 PM

CMDF
- Total No. of Works : 02 Nos
- Sector : Buildings
- Bids Downloading Starting Date : 09-06-2023 from 04.00 PM
- Last Date & Time for receipt of Bids : 26-06-2023 at 04.00 PM
- Price Bid Opening Date & Time : 26-06-2023 at 04.30 PM

Further details and clarifications can be sought from the Commissioner, Gooty Municipality during the office hours on all working days.
Sd/- Commissioner
Gooty Municipality

పుస్తక పఠనంతో భాషపై పట్టు

గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ

ప్రజాశక్తి-గుత్తి

గుత్తిలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ

విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే తెలుగుభాషపై పట్టు సాధిస్తారని గ్రంథాలయాల సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ సూచించారు. గురువారం పట్టణంలోని గ్రంథాల యాన్ని జిల్లా కార్యదర్శితోపాటు గ్రంథాలయాల సంస్థ మాజీ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వేసవి విజ్ఞాన తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పి.రమ మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటుతో విజ్ఞానం పెరిగి వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చన్నారు. ఎల్ఎం.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హెచ్. రామాంజనేయులు, సల్మాన్ రాజ్, ఖాసీం పీరా తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాల, బాలికలు అభ్యసించిన విషయాల్లో ఎంత వరకూ పరిజ్ఞానం ఉంది అనే విషయాలను విద్యార్థులను పరీక్షించారు. రమ మాట్లాడుతూ శిక్షణ శిబిరాలు అయిపోయిన తర్వాత కూడా బాల బాలికలు గ్రంథాలయానికి వచ్చి అనేక రకాలైన పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కమ్మన్న, సహాయ గ్రంథాలయ అధికారి హేమలత, సిబ్బంది రాము, రిసోర్స్‌పర్సన్లు సిరాజుద్దీన్, చిత్రకారుడు శ్రీధరన్, ఆంగ్ల ఉపాధ్యాయుడు సిరాజుద్దీన్, మ్యాథ్స్ టీచర్ హనుమంతురాయుడు, డాన్స్ మాస్టర్ రమేష్, తెలుగు మాస్టర్ ఎర్రిస్వామి, చెస్ అండ్ క్యారమ్స్ శిక్షకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభం

అనంతపురం : స్థానిక హౌసింగ్ బోర్డు పాత ఎస్‌బిఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎస్పీ కంచి శ్రీనివా సరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యావెలుగులు సమాజా న్ని జాగృతం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ లక్ష్యం చేరుకోవాలంటే చదువు చాలా అవసర మన్నారు. నూతనంగా నిర్మించిన ఆర్యన్ విద్యాస ంస్థ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల న్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు సందీప్, నాగ రాజు మాట్లాడుతు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో క్రమ శిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన తాము ఎంటెక్ చేశామన్నారు. ఉన్నత లక్ష్యంతో ఉన్న ఇద్దరి మనోభావాలు ఒక్కటి కావటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దృఢ సంకల్పంతో చదువు పూర్తి అయిన తర్వాత 2017లో సాయినగర్ ఆర్యన్ అకాడమీని ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆర్యన్ అకాడమీ ద్వారా ఎస్ఐ, కానిస్టేబుల్, బ్యాంక్ కోచింగ్‌లో రాజీలేకుండా అత్యుత్తమ శిక్షణను అందించి మన్ననలు పొందినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయబాస్కర్‌రెడ్డి, ఎస్జీఒ ఎజి.ప్రమీలారెడ్డి, ఎజి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఆశ్రయ క్రిష్ణారెడ్డి, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం

ఉరవకొండ : విసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్ ప్రాంగణంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి అనంతపురం సహకారంతో విసీకే పార్టీ, అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో వైద్యులు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ శరీరంలో అతి ముఖ్యమైనది గుండె అన్నారు. ఇందులో భాగంగా మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ అమర్ మహేష్ 100 మందికి గుండెకు సంబంధించి చికిత్సలు చేయగా అందులో దాదాపుగా 30 మంది గుండె జబ్బులతో బాధపడుతున్నాట్లు గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వైద్యసిబ్బంది, ఉరవకొండ నియోజకవర్గ వీసీకే అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి మహేష్, యూత్ లీడర్ చిన్న స్టూడెంట్ ఫెడరేషన్ కో కన్వీనర్ కేశవ, రాయదుర్గం తాలూకా అధ్యక్షులు కేసీ పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు బలరాం, యన్నప్ప, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **MUKKARA VEERA BRAMHAM** S/0. MUKKARA JAYAPRAKASH NARAYANA. Residing at D.No. 15-784, Kamala Nagar, Anantapur Town, Anantapur Dist. A.P. I have changed my name from MUKKARA VEERA BRAHAM (Old Name) to **MUKKARA VEERA BRAMHAM** (New Name) for all future purpose.

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి : ఎడిఎ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

విత్తనకాయలను పరిశీలిస్తున్న ఎడిఎ రవి

ప్రతి ఒక్క వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండాలని ఎడిఎ ఎం.రవి ఆదేశించారు. గురువారం మండలంలోని రేకులకుంట రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సబ్సిడీ వేరుశనగ, పచ్చి రొట్ట విత్తనాలు, ఎరువుల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో మృగశిర కార్తె ప్రారంభమైందన్నారు. వచ్చే ఆరుద్ర కార్తె నాటికి రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీని పూర్తి చేయాలని సూచించారు. అంతకు మునుపు మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పెద్దకొండయ్య, కొర్రపాడు ఉప సర్పంచి శ్రీనివాసరెడ్డి, రైతులు రామకృష్ణారెడ్డి, మహానందరెడ్డి, ఆపిల్ సంస్థ ప్రతినిధి తిరుపాల్‌తో సమావేశమై విత్తన నాణ్యత, ఎరువుల లభ్యత, డ్రోన్ స్ప్రేయర్‌పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్యాంసుందర్‌రెడ్డి, ఎఇఒలు పవన్, జ్ఞాన జ్యోతి రైతు భరోసా కేంద్రం ఇన్‌ఛార్జిలు శిరీషా, అనూషా, రమాకాంత్, జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

15న మహాధర్నా, వంటావార్పు

ప్రజాశక్తి-ఉరవకొండ

శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15న ఉరవకొండలోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మహాధర్నా, వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు ఆనంద్ రాజ్, కేంగూరి ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు విడపనకల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గాంధీ హరిజన హాస్టల్ సంబంధించి 1941 నుంచి 2008 సంవత్సరం వరకూ సర్వేనెంబర్ 533/బి1 లో ఉన్న 1.65 సేట్లు భూమికి ఖాతా నెంబర్418 లో శ్రీ గాంధీ హరిజన హాస్టల్ తరపున కార్యదర్శి అబ్దుల్ రజాక్ సాబ్, వగైరా అని ఉండేదన్నారు. అయితే 2008వ సంవత్సరం నుంచి ఖాతా నెంబర్ 12గా మార్చి అబ్దుల్ అనువంశికం అని నమోదు చేసి రికార్డులను తారుమారు చేశారన్నారు. ఈతారుమారులో రెవెన్యూ అధికారులతోపాటు సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇప్పటికే స్పందనలో ఫిర్యాదు చేయగా కలెక్టర్, ఆర్‌డిఒల నుంచి సంబంధిత భూమిని తిరిగి పాతవారి పేరుపైనే చేయాలని ఆదేశాలుజారీ చేశారన్నారు. అయినా స్థానిక తహశీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇందుకు నిరసనగా వంటావార్పు, ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూరు మండలాల హరిజన సోదరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు రఘురాములు, రాజమ్మ, ఉమాశంకర్, ఆల్లప్ప, నాగేంద్ర, వెంకటేసులు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపికి పూర్వవైభవం

నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన నాగేష్ సోదరుడు నాగార్జున కుమారుడు శివమణి కేశఖండనలో శ్రావణిశ్రీ పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది టిడిపి ప్రభుత్వమే అన్నారు. కావున ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కడవకల్లు గోవర్ధనరాజు, చెర్లోపల్లి రవి, జయరామిరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ

విడపనకల్ 2వ వైస్ ఎంపిపిగా పుష్పావతి భీమ్‌రావు

ప్రజాశక్తి-ఉరవకొండ

వైస్ ఎంపిపి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

విడపనకల్ మండలం రెండవ వైస్ ఎంపిపిగా రాకెట్ల పుష్పావతి భీమ్‌రావు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా విడపనకల్‌లోని ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో ఎన్నికల అధికారి అంజుమన్ సప్రీన్, సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండవ వైస్ ఎంపిపి నియమక ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రెండో వైస్ ఎంపిపి అభ్యర్థిగా మండల పరిధిలోని హంచనహళ్ ఎంపిటిసి రాకెట్ల పుష్పావతి భీమ్రావు మాత్రమే దరఖాస్తు చేసుకోగా హావలిగి ఎంపిటిసి రాజమ్మ, వి.కొత్తకోట ఎంపిటిసి తిమ్మరాజు బలపరిచినట్లు తెలిపారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో 2వ వైస్ ఎంపిపిగా పుష్పావతిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి డిక్లరేషన్ పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం పుష్పావతి భీమ్‌రావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డితో పాటు మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా పుష్పావతి భీమ్‌రావు దంపతులను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, 1వ వైస్‌ఎంపిపి మోదుపల్లి సునీత రామాంజనేయులు, వైసిపి మండల కన్వీనర్ బసన్న, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, నాయకులు కరణం భీమిరెడ్డి, పంపాపతి, ఉమాశంకర్, వన్నూరుస్వామి, సురేష్‌యాదవ్, ప్రసాద్, హంపయ్య, రఘురాములు, రాజశేఖర్, రామురెడ్డి, లింగన్న, గాజుల వెంకటేసులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గుత్తి : పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా మరో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గుత్తి ఆర్ఎస్ లోని అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రణీత్ (18), హెూరబ్ చర్చి ప్రాంతానికి చెందిన కిరణ్ లు కొత్తపేట వైపు నుంచి 67వ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంలో వస్తూ లారీని ఓవర్టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నుంచి ప్రణిత్ ఎగిరి రహదారిపై పడ్డాడు. అతడిపై లారీ దూసుకెళ్లింది. ఆ యువకుడి తలచింద్రమై అక్కడికక్కడే మరణించాడు. కిరణ్ మరో ద్విచక్రవాహనంలో వెళ్తున్న మహేష్ లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రణీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

ప్రయాణికుడి నుంచి నగదు అపహరణ

గుత్తి : బస్సులో ప్రయాణిస్తున్న వ్యాపారి నుంచి రూ.7 లక్షల నగదును దుండగులు అపహరించుకెళ్లిన సంఘటన గుత్తిలో గురువారం చోటు చేసుకుంది. నరసరావుపేటకు చెందిన శ్రీనివాసరావు వస్త్రాలు వ్యాపారం చేసేవాడు. ఇందులో భాగంగానే గత రాత్రి విజయవాడ నుంచి గుత్తికి ఆర్టీసీ బస్సులో వచ్చాడు. గుత్తి బస్టాండ్ లో బస్సు దిగి పామిడికి వెళ్లేందుకు మరో బస్సు ఎక్కాడు. పామిడిలో దిగి వస్త్రా దుకాణాల వద్ద డబ్బు ఇచ్చేందుకు తన బ్యాగును చూసుకోగా అందులోని రూ.7లక్షలు కనిపించలేదు. గుత్తిలో చోరీ జరిగినట్లు గ్రహించిన బాధితుడు లబోదిబోమంటూ గుత్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మద్యం పట్టివేత

గుత్తి : మండలంలోని జక్కలచెరువు గ్రామంలో ఓ ఇంటిలో ఉన్న అక్రమ మద్యం బాటిళ్లను గురువారం పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం బాటిళ్ల విక్రయిస్తున్న సమాచారంతో దాడి చేసి 20 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సీఐ ఎం.వెంకటరామిరెడ్డి తెలిపారు. నిందితుని అరెస్టు చేశామని ఆయన వెల్లడించారు.

పుట్లూరు మండల సర్వేయర్‌గా శాంతి

పుట్లూరు : మండలం సర్వేయర్‌గా శాంతి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న శాంతిని బదిలీపై పుట్లూరుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు చేరుకుని తహశీల్దార్ మోహన్‌కుమార్ వద్ద జాయినింగ్ రిపోర్ట్ అందించారు.

రీసర్వేపై సమావేశం

పుట్లూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో భూరీసర్వేపై తహశీల్దార్ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం విఆర్ఒ, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సర్వే ఎలా చేయాలన్న విషయాలపై జిల్లా సర్వేయర్ చెన్నయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి మంజునాథ్, మండల సర్వేయర్ శాంతి, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌టోర్నీ ప్రారంభం

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహితా ఫుడ్స్ వారు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఐ ఖాజాహుస్సేన్ గురువారం ప్రారంభించారు. మొదటి మ్యాచ్ వరదాయపల్లి-కొండాపురం జట్ల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, రామాంజులరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి. జిల్లా యువజన నాయకుడు యోగేశ్వర్‌రెడ్డి, మహితా ఫుడ్స్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విశ్వను కలిసిన వ్యవసాయ శాఖ డిఎఒ

ఉరవకొండ : మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని అనంతపురం జిల్లా నూతన వ్యవసాయ అధికారిణి (డిఎఒ) ఉమామహేశ్వరమ్మ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన డిఎఒ ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వేరుశనగ విత్తన పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రైతులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డిఎఒకి సూచించారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి : ఇఒఆర్‌డి

నార్పల : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులేకుండా చూడాలని ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని వెంకటాంపల్లి, నాయనపల్లి గ్రామపంచాయతీల్లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవీంద్రారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాగునీటి బోర్లు, కొళాయిలు, తాగునీటి ట్యాంకుల వద్ద పరిశుభ్రత పాటించాలన్నారు. కొళాయిల్లో నీరు వృథాగా వెళ్లకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లీశ్వరి, లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు వహీదా, కుల్లాయిస్వామి, స్థానికులు కొండారెడ్డి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలి

పెద్దవడుగూరు : రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు రాయితీపై అందించే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని గుత్తి ఎడిఎ వెంకటరాముడు సూచించారు. గురువారం మండలంలోని చిన్నవడుగూరు, పెద్దవడుగూరులో ఉన్న ఆర్‌బికె కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 0సాగు ప్రారంభమైనందున రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఖరీఫ్ వేరుశెనగ పంపిణీ ఏవిధంగా ఉందని తెలుసుకున్నారు. తర్వాత పెద్దవడుగూరులోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి పలు దస్త్రాలను పరిశీలిచారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని బిల్లులు లేకుండా ఎవరూ క్రయవిక్రయాలు జరపరాదన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి హబ్ మేనేజర్ కృష్ణభగవాన్, మండల వ్యవసాయాధికారిణి మల్లీశ్వరి, విస్తరణాధికారులు సునీత, రజినీ, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 21 మంది ఎంపిక

గుత్తి : పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల, పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలల్లో వికెర్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో 21 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్లేస్‌మెంట్ అధికారి బాబాఫక్రుద్దీన్ తెలిపారు. ఈజాబ్‌మేళాలో శ్రీసాయి డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కలిసి దాదాపు 65 మంది హాజరవగా 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలు ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.5 లక్షలు ఉంటుందన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారిని శ్రీబాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్, శ్రీసాయి డిగ్రీ కళాశాల క్యాంపస్ సీఈవో ఎ.శ్రీరాములు, ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్‌రెడ్డి, పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వికెర్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ డి.కిరణ్, హెచ్ఆర్ రిక్రూటర్ జిఎస్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు